ఉదయం ౧౧౩

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ
బుధవారం
23-1-'74

THE ANDHRA PATRIKA
Regd VJ. NO. 49

సంపుటం : 60
సంచిక : 287
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి



అందమైన వజ్రములు
స్వి గుణీకృతమైన ఆనంద మిచ్చే బహుమతి... అది మంచిదై వుండాలి పైగా మీచే నువ్వందించి శ్రేష్ఠమైన వజ్రములకు పేరు పొందిన
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాసు-3.

పంచాయతీరాజ్ సంస్థలలో మిగులు సిబ్బంది తొలగింపు జరగదు : ముఖ్యమంత్రి శ్రీ జలగం హామీ

"కష్టాలు అధిగమించడానికి వారికి భారతదేశ సహాయం ఉంది, మరి మనకో !"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 22: పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులలోని ఇంజనీరింగ్ శాఖలలో పనులు లేకుండా ఉన్న సూపర్వైజర్లు, వోవర్‌సీర్‌ల వంటి మిగులు సిబ్బందిని ఉద్యోగాలనుంచి తొలగించడం మాత్రం జరుగదని ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు నేడు శాసనసభలో హామీ ఇచ్చారు.

ఈ ఉద్యోగులను ఇతర కార్యాలయాలలోకి తీసుకొనడం జరుగుతుందని రాష్ట్ర నీటి సరఫరా పథకాల క్రింద వారి సేవలను వినియోగించేట్లు చూడవలసిందని పంచాయితీ రాజ్యశాఖ చీఫ్ ఇంజనీరును తాను కోరానని ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పీటర్‌పాల్ (కాం) నల్లవురెడ్డి శ్రీనివాసులురెడ్డి (ఎస్. డి. ఎస్.) ప్రభృతుల ప్రశ్నల పై ఉన్నప్పుడైన ప్రశ్నలకు జవాబిస్తూ తెలియజేశారు.

ప్రధాన ప్రశ్నకు జవాబిస్తూ పంచాయితీ రాజ్య సంస్థల ఆర్థిక స్వావలంబన మెరుగైన తరువాతనే ఈ సంస్థలలో పని చేసే వర్క్ చార్జ్‌డ్ జస్టిఫైడ్ కేటగిరీ పదవులు శాశ్వతం చేసే విషయం పరిశీలించ గలమని ముఖ్యమంత్రి అన్నారు.

పంచాయితీ రాజ్య వ్యవస్థ ప్రారంభమైన నాటినుంచి నేటి వరకు వారి ఉద్యోగాలు తాత్కాలికి ప్రాతిపదికి పైనే కొనసాగడం పై సభ్యులు విచారం వ్యక్తం చేశారు.

నెల రోజులలోనైనా ఈ విషయం తేల్చి వేయాలని శ్రీ వి. కృష్ణ(క) కోరగా ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

పంచాయితీ విస్తరణాధికారుల ప్రొబేషన్ త్వరలో ప్రకటించమని ఆదేశిస్తామని ముఖ్యమంత్రి— శ్రీనివాసులు రెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. పది సంవత్సరాలు సర్వీసు ఉన్నవారి విషయంలో కూడా ప్రొబేషన్ ప్రకటించబడకపోవడం నిజమేనని ఆయన ఒప్పుకున్నారు. ఇందును గురించి తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఒక ఆంధ్ర, మరొక తెలంగాణా అధికారిని సెలక్షన్ గ్రేడ్‌లో తెచ్చినప్పుడు కొందరు ఉద్యోగులు కోర్టులో దావాలు వేసి నిలువుదల ఉత్తర్వులు తేవడం ప్రభుత్వ ప్రయత్నాలకు కొంత ఆటంకం జరిగిందని ఆయన వివరించారు.

కొత్త మంత్రుల నియామకానికి భయపడను

హైదరాబాద్, జనవరి 22 : కొత్త మంత్రులను చేయడానికి తాపేపీ భయపడడం లేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో అన్నారు.

శ్రీ విశ్వంకరరావు వెంకటరత్నం ముఖ్య మంత్రి పంచాయతీరాజ్ మంత్రిగా ఎవ్వరిని చెయ్యాలఅని అన్వేషిస్తున్నామని చెప్పారని, అవినీతి నిరోధానికి కూడా ఒక మంత్రిని చెయ్యాలని, కొత్త మంత్రులను చెయ్యడానికి ముఖ్యమంత్రి భయపడుతున్నట్లు వున్నదని అన్నారు.

అప్పుడు ముఖ్యమంత్రి లేచి కొత్త మంత్రులను చేయడానికి తాపేమీ భయపడటంలేదన్నారు.

ఎయిర్‌లైన్స్‌కు అమెరికా అప్పు

వాషింగ్టన్, జనవరి 22 : కోటి 92 లక్షల డాలర్లు(రు. 14.4 కోటు) ఖర్చులో మూడు బోయింగ్ 737 జెట్ విమానాలు కొనుగోలు చేసేందుకు ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థకు అమెరికా ఎగుమతి, దిగుమతి బ్యాంకు 86 లక్షల 20 వేల డాలర్లు (రు:6. 48 కోట్లు) ఇప్పుడిస్తుంది.



పరిశ్రమాభివృద్ధికి కేంద్ర సహాయం గురించి ముఖ్యమంత్రి ఆశాభావం : బసిరెడ్డికి ఆపాదించిన ప్రకటన నిజంకాదని జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22 : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత కోట్ల రూపాయల సహాయం లభించనున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి వెల్లడించినట్లుగా పత్రికలలో రెండు లోజాల క్రితం ప్రచురించబడిన ప్రకటన నేడు శాసన సభలో ప్రతిపక్ష సభ్యుల నిశిత విమర్శకు గురి అయింది.

ప్రశ్నోత్తరాల సమయానంతరం ఈ విషయాన్ని గూర్చి సభలో ప్రధానంగా చర్చ జరిగింది. ఈ విషయంపై శ్రీ పంచా సత్య నారాయణ (క) ముఖ్యమంత్రిని వివరణ కోరారు. కేంద్రప్రభుత్వం ఇందు గురించి ఇంకా నిర్ణయం తీసుకొనకమునుపు, ఇలా మంత్రి ప్రకటించడం వలన రాష్ట్రానికి కేంద్రం నుంచి మరింత ఎక్కువ డబ్బు రాబట్టుకునే శక్తిని మనం కోల్పోయామా అని ఆయన ఆగ్రహంగా ప్రశ్నించారు. నిజానికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన రాష్ట్రాల స్థాయికి త్వరితంగా చేరాలంటే కనీసం మూడు నాలుగువందల కోట్ల రూపాయల సహాయం కేంద్రం చేయాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గూర్చి చర్చించడానికి ఢిల్లీ వెళ్లే సమయంలోనే మంత్రి ఇటువంటి ప్రకటన చేయడం శోచనీయమని శ్రీ పంచా సత్యనారాయణ అన్నారు. ఇది అసందర్భమూ, బాధ్యతారహితమైన ప్రకటన అని ఆయన వివరించారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇందుగూర్చి సమాధానమిస్తూ, పరిశ్రమల ముఖ్యమంత్రి అటువంటి ప్రకటన చెయ్యలేదన్నారు. నిజానికి అంతకు మూడునాలుగు రోజులకు సహాయమే రావాలని రాష్ట్ర ప్రభుత్వమూ ప్రజలు కోరుకున్నారని, ప్రధాన మంత్రి ఈ కోర్కెను గౌరవించి ఆశించిన మేరకు సహాయము చెస్తారని తాము నిశ్చయిస్తున్నామని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి ఆ ప్రకటన చేయలేదంటున్నప్పుడు ఆ ప్రకటన పత్రికలలో రాగానే, మంత్రి ఎందుకు ఖండించలేదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ(క) ప్రశ్నించారు. కేంద్రమంత్రి నుంచి పొందవలసిన సహాయం విషయంలో రాష్ట్రప్రభుత్వ అలసత్వం మూలంగా దృఢచిత్తముతో వ్యవహరించాలని శ్రీ సత్య నారాయణ అన్నారు.

పరిశ్రమల మంత్రి నిన్న ఢిల్లీ పర్యటన నిమిత్తం వెళ్లేముందు తాను స్వయంగా పత్రికావార్తగురించి ప్రశ్నించానని, అట్టి ప్రకటన తాను చేయలేదని ఆయన స్పష్టీకరించారనీ ముఖ్యమంత్రి అన్నారు. అయినప్పటికీ ఇటువంటి ప్రకటన చేసే టప్పుడు మంత్రులు జాగ్రత్త వహించాలని తన సహచరులందరినీ కోరానని శ్రీ వెంగళరావు తెలియ జేశారు.

ప్రైవేట్ భవనాల్లో బస, ప్రైవేట్ కార్లలో ప్రయాణం తగదు

మంత్రులకు ముఖ్యమంత్రి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22 : మంత్రులు తమ పర్యటనలలో ప్రైవేటు భవనాలలో బస చెయ్యరాదనీ ప్రభుత్వ వాహనాలలోనే తిరగాలనీ తాము సలహా యివ్వగలనని ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన సభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పంచా సత్యనారాయణ(క) ప్రశ్నపై వచ్చిన ఉప ప్రశ్నలకు జవాబుగా ఆయన పై విషయం చెప్పారు. తాను మాత్రం ప్రభుత్వ అతిథి గృహాలలను ప్రభుత్వ వాహనాలనే తమ పర్యటనలో వాడు తున్నామనీ, తమ సహచరులుకూడా ఆ ఆచారాన్నే పాటిస్తున్నారని తాము భావిస్తున్నామని ఆయన ఆట్టికట్టు బాటును అనుసరించమని వారికి సూచించ గలమని ముఖ్యమంత్రి చెప్పారు.

నిష్పక్ష పరిపాలనకు అటువంటి కట్టుబాట్లు మంత్రులకు అవసరమని శ్రీ సత్య నారాయణ అభిప్రాయముతో ముఖ్యమంత్రి ఏకీభవించారు.

మంత్రుల ప్రవర్తనకు మార్గ దర్శకంగా ప్రస్తుతం రాజ్యాంగంలోనూ, 1951 ప్రజా ప్రతినిధుల చట్టంలోనూ ఉన్న ప్రవర్తనా వళిని అనుసరించడం జరుగు తున్నదని ఆయన ప్రధాన ప్రశ్నకు జవాబుగావివరించారు. మంత్రులు తమ ప్రదేశ బాధ్యతలు స్వీకరించగానే తమ ఆస్తిపాస్తుల వివరాలు ప్రకటించడం సబబని శ్రీ సి. వి. కె. రావు (ఇం) అనగా ముఖ్యమంత్రి పదని స్వీకరించిన వెంటనే తాను తన ఆస్తిపాస్తులగూర్చి ప్రధానమంత్రికి ఏటేటా వివరాలనీ తన సహచరులుకూడా అలాచెస్తున్నట్లున్నారని ముఖ్య మంత్రి అన్నారు.

అనుమతి లేకుండా నడిచే హాల్లర్లకు లైసెన్సుల సమస్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 22: రాష్ట్రంలో అనుమతి లేకుండా నడుపబడిన హాల్లర్ మిల్లర్లకు లైసెన్సులు జారీచేసే విషయాన్ని మంత్రివర్గం త్వరలో ఒక నిర్ణయం చేస్తాం దని శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఇవాళ తెలియజేశారు.

శ్రీ డి. వెంకటేశం, శ్రీ ఎస్. శ్రీనివాసులు లెవ్వనెత్తిన సావధాన తీర్మానంపై సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి పై విషయం తెలియజేశారు.

రాష్ట్రంలో ఇలా అనుమతి లేకుండా నడుపబడుతున్న హాల్లర్లు దాదాపు 700వరకు వున్నవనీ, వాటి లక్షల రూపాయలు ఇందులో పెట్టుబడి పెట్టారనీ, ఈ హాల్లర్లు నడుపుతున్నవారు ఎదేశబ్బంది ప్రభుత్వానికి తెలుసునని ముఖ్యమంత్రి చెప్పారు.

వారు ఎటువంటి నష్టం పొందకుండా సహాయపడే విషయం ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

అనుమతిలేని హాల్లర్లకు లైసెన్సులు ఇచ్చినట్లుగానే చిన్నచిన్నవారునడుపుకునే హాల్లర్లకుకూడా లైసెన్సులు ఇవ్వాలని శ్రీ శ్రీనివాసులు రెడ్డి కోరగా, ముఖ్యమంత్రి హాల్లర్లను వెనుకవేసుకొని రాండని సభ్యులకు సలహా ఇచ్చారు. ఈ హాల్లర్లది అక్రమమైన ఉనికి. నిబంధన ప్రకారం ప్రభుత్వంపోతే ఈ హాల్లర్లవల్ల నిరర్థకమైన నష్టానికి గురిఅయి తీరుతారు. కనుకనే ప్రభుత్వం సానుభూతితో ఉన్నది.

— — — :o: — — —

వెనుకబడిన వర్గాల ఉద్యోగాల శాతం: ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22 : దేవస్థానాలలో సహా ప్రభుత్వ అజమాయిషీలో నిర్వహింపబడే అన్ని సంస్థలలోను హరిజనులకు 14 శాతం, గిరిజనులకు 4 శాతం, వెనుకబడిన తరగతులకు 25 శాతం ఉద్యోగాలు కేటాయించాలనే నిబంధన కట్టుదిట్టంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి సాయంత్రం శాసన మండలిలో హామీ ఇచ్చారు.

తిరుమల— తిరుపతి దేవస్థానంలో 31—3—71 నాటికి వున్న హరిజన గిరిజన వెనుకబడిన జాతులకు చెందిన ఉద్యోగుల సంఖ్య గురించి శ్రీ గుంటూరు బాపనయ్య (సి. పి. ఎం.) అడిగిన ప్రశ్నపై ముఖ్య మంత్రి కల్పించుకుని పై విధంగా చెప్పారు.

అంతకుముందు దేవాదాయ శాఖమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు సమాధాన మిస్తూ తిరుపతి దేవస్థానం ఉద్యోగులలో హరిజనులు 9, గిరిజనులు 18, వెనుకబడిన తరగతులవారు 96 మంది వున్నారనీ, అందులో 36 మంది శాశ్వత ప్రాతిపదికపై ఉద్యోగం చేస్తున్నారని చెప్పారు.

శ్రీలంక ప్రధాని ఢిల్లీ ఆగమనం: ఉపరాష్ట్రపతి స్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 22: భారతదేశంలో కొద్ది రోజుల పాటు పర్యటించే నిమిత్తం శ్రీలంక ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే ఈ మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కొద్దిగా అస్వస్థులుగా ఉన్నందువల్ల ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పఠక్ విమానాశ్రయానికి వచ్చి, శ్రీమతి బండారనాయకేకు స్వాగతం చెప్పారు.

అంతకు మునుపు శ్రీమతి బండారనాయకే మద్రాసులో కొద్ది సేపు ఆగి, ఐ. ఎ. ఎస్. ప్రత్యేక విమానం "రజదూత్" లో ఢిల్లీకి బయలుదేరి వెళ్లే ముందు రాజభవన్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ పర్యటన ఫలప్రదం కాగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం పరిష్కరించుకొనవలసిన సమస్యలు కొన్ని ఉన్నాయి. వాటిని గూర్చి చర్చించేందుకు నేను ఢిల్లీ వెడుతున్నాను" అని ఆమె వివరించారు.

మద్రాసు విమానాశ్రయంలో శ్రీమతి బండారనాయకేకి తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, ఆయన సతీమణి రాష్ట్ర మంత్రి శ్రీమతి సత్యవాణిముత్తు, నీడ్కోలు చెప్పారు.

"నవభారత్" పత్రిక ప్రచురణకు అంతరాయం

రాయపూర్, జనవరి 22 : న్యూస్ ప్రింట్ లభ్యం కాకపోవటంవల్ల స్థానిక హిందీ దినపత్రిక 'నవభారత్' నేడు వెలువడలేదని ఆ పత్రిక మేనేజిమెంటు తెల్పింది.

రాష్ట్రంలో నెలకొల్పని పరిశ్రమల లైసెన్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 22 :ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పరిశ్రమలు నెలకొల్పుకొనుటకై కేంద్ర ప్రభుత్వం లోగడ జారీచేసి వున్న పెద్దమొత్తంలోని లెటర్స్‌ఆఫ్ ఇంటెంట్ బంక్ క్రియారూపంలోకి కొనిరావసివున్నది.

1967 లగాయితు, కిందటి సంవత్సరం ఆగస్టు వెలాఖరుదాకా రాష్ట్రంలో వివిధ పరిశ్రమల స్థాపనకై జారీ చేయబడివున్న 16 లెటర్స్‌ఆఫ్ ఇంటెంట్‌లోనూ, రెండింటిని మాత్రమే, పారిశ్రామిక లైసెన్సుల క్రిందకి మార్చుటం జరిగినది. వీటిలో టేపు రికార్డర్‌లని తయారుచేసే విభాగం త్వరలో వాణిజ్యపరంగా ఉత్పత్తిని ప్రారంభం చేయవలసి వుంది.

సర్క్యూట్ బ్రేకర్‌లు, మరియుకరెంట్ పొటెన్షియల్ ట్రాన్స్‌ఫార్మర్‌లా ఉత్పత్తికి గాను 1971 జనవరినెలలో పారిశ్రామిక లైసెన్సు మంజూరు చేయబడ్డదన్ నేడిక్కడ జరిగిన రాష్ట్రాల పరిశ్రమల మంత్రుల సమావేశంలో అందజేయబడిన అజెండా ద్వారానోట్సుద్వారా వెల్లడి అయింది. ఇంతవరకు ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు, ఫ్యాక్టరీ బిల్డింగ్ నిర్మాణం పూర్తిచేసి సిబ్బందికి రిక్రూట్‌చేయాట జరిగినది. ఒక ట్రాన్స్‌ఫార్మర్‌కూడా నెలకొల్పారు.

ఏప్రా 10 వేల టేపురికార్డర్‌లు ఉత్పత్తికి కడదిన ఆగస్టునెలలో, పారిశ్రామికలైసెన్సు ఇవ్వారు. సవివరమైన ప్రాజెక్టు నివేదిక తయారవుతున్నది. సంయుక్త రంగంలోని యూకర్మాగారంకి,దేశంలోసాంకేతికపరిజ్ఞానాన్ని అభ్యసించేనుకొనడం పూర్తి అయింది.

రాష్ట్రానికి జారీ చేయబడిన 16 లెటర్స్ ఆఫ్ ఇంటెంట్‌లోను 7 లెటర్స్‌ఆఫ్‌ఇంటెంట్ 1970 లో జారీ చేశారు. 1971 లోను, 1972 లోనూ మూడేసిచొప్పున జారీచేయబడినై. '67 లో ఒకటి, '69 లో ఒకటి, '73 లో ఒకటి జారీచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో అయిదవ ప్రణాళికలో భారీ మధ్యతరహా పరిశ్రమలు, ఇనిజనంపదల అభివృద్ధికి రు. 17.35 కోట్లు పెట్టుబడి మొత్తం కేటాయించాలని ఈ లోగా సిఫార్సు చేయబడింది.

— — — :o: — — —

బంగారంధర పెరుగుదల

బొంబాయి, జనవరి 22 : బంగారం, వెండిధర నిన్న ఇక్కడ విపరీతంగా పెరిగిపోయింది. పదిగ్రాముల బంగారం ధర 422 రూపాయలు, కిలో వెండిధర 933 రూపాయలు పుంది. పది తులాల విదేశీ బంగారం బిస్కెట్‌ధర 5000 నుంచి 5500 రూపాయిల దాకా వుంది. సవరను బంగారం ధర 350 రూపాయలు.

మార్కెట్‌లో ఫ్రాంకు విలువను స్వేచ్ఛగా నిర్ణయించుకొనేందుకు ప్రస్స్ తీసుకున్న నిర్ణయం దరిమిలా, అంతర్జాతీయంగా బంగారం ధర పెరిగిన కారణంగా, దాని ప్రభావం ఇక్కడ మార్కెట్‌పై పడింది. లండన్‌లో ఆవున్స్ బంగారం 141.75 డాలర్లున్నుండి.

పోర్టు బ్లేర్‌లో పెద్ద అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, జనవరి 22: పోర్టుబ్లేర్‌లో నేటి ఉదయం పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. నగర మార్కెట్‌లో అధికభాగం దగ్ధం అవుతూవుండగా, పంటలు అర్పడానికి సైన్యాన్ని పిలిచారు. ప్రాణనష్టం లేదని రేడియోవార్తలు తెలుపు తున్నాయి. కాని నాలుగు గంటలసేపట్లో రెండు కోట్ల కిమ్మతుచేసే ఆస్తినష్టం సంభవించినట్టు చెబుతున్నారు.

— — — :o: — — —

న్యూఢిల్లీ, జనవరి 22 : పారిశ్రామిక శాఖాభివృద్ధి శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం "ఫ్లూ"తో బాధపడుతున్నారు. ఆయన కార్యక్రమాలన్నీ నేడు రద్దు అయినాయి.

కొన్ని రకాల నూనెలు, గ్రీజ్‌ల ధరలు పెంపు

న్యూఢిల్లీ, జనవరి 22: ఫర్నేస్ ఆయిల్, బిటుమెన్, నాఫ్తా (ఎరువుల ఉత్పత్తికి వినియోగిస్తేతప్ప) లూబ్రికెంట్స్, గ్రీజుల అమ్మకం ధరలు బుధవారం నుంచి పెంచుతున్నారు.

నూనె కంపెనీలకు దిగుమతి చేసుకుంటున్న క్రూడ్‌ఆయిల్ ధర విపరీతంగా పెరిగినందున వచ్చే నష్టాన్ని భర్తీ చేయడానికిగాను ఈ పెంపుదల జరుగుతున్నది.

ఇలా పెంచినందువల్ల పెకండక్రేడ్ లూబ్రికెంట్స్ అమ్మకం ధరలు లీటర్‌కు ఒక రూపాయి చొప్పున, ఇతర లూబ్రికెంట్స్ ధర లీటరుకు 50 పైసలు చొప్పున పెరుగుతాయి.

నాఫ్తా ధరలు ఇప్పటికి రెండు డఫాలు పెంచారు. జూన్ 11 న టన్నుకు రు 48—12 గాను, గస్టు 22న టన్నుకు రు 60లుగాను అపెంచి ఉన్నారు.

ధాన్యాల ధరల పెరుగుదల, ఎరువులు, సిమెంటు కొరతపై శాసనసభలో ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22 : ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరగడం, ఎరువులు, సిమెంటు, నిత్యావసరాలు, క్రిమి సంహారక ఆవుపదార్థాలకొరత, అధికధనపుల విధింపు, పేదరైతుల నుండి నిర్బంధముగా కొన్నబకాయిల వసూళ్ళపట్ల వాటి ఉదయం శాసన సభలో పలువురు అధికార ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తపరచారు.

గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై రెండవరోజు చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు ఆరుసూత్రాల పథకం పట్ల పార్టీల వ్యక్తపరచగా మరి కొందరు ఆ పథకాన్ని నిశితంగా విమర్శించారు.

అభ్యుదయ ప్రజాస్వామ్యపార్టీ నాయకుడు శ్రీ వీరేటి పరశురామనాయుడు చర్చను ప్రారంభిస్తూ శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న నదీ నరిపై రెండు కోట్ల రూపాయల వ్యయంతో రెగ్యులేటర్ నిర్మాణాన్ని సత్వరం చేపట్టాలని కోరారు. వ్యవసాయరంగం గురించి ఆయన ప్రస్తావించి రైతులకు పురనాగళ్ళు, ఎరువులు, తెగుళ్ళమందులు, విత్తనాలు కొరత ఏర్పడిందని అన్నారు. ఆధిక ధరలలో ప్రజలు సతమతమవుతున్నారని ఆయన విమర్శించారు. అభ్యుదయ సంఘటన నాయకుడు శ్రీ కె. రంగారావు మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగం చేదనంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో పేర్చుటు ఆందోళనకు కేంద్ర ప్రభుత్వం సూత్రధారి అని ఆయన ఆరోపించారు. మంత్రివర్గాల బలహీనతవల్లనే ఆందోళనలు వచ్చాయన్నారు. అధిక సంఖ్యాకులుగా ఉన్న ఆంధ్రులకు కేంద్రం లొంగిపోయి ఆరు సూత్రాల పథకం తెచ్చిందని ఆయన అన్నారు. ప్రభుత్వఆహార వాణిజ్య సంస్థ దరిద్రదేవతగా దాపురించిందని ఆయన నిరూపించారు.

శ్రీమతి బి. కళావతి(కాం) మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో కలువు పనులు ఆమలుకు రెండు కోట్ల రూపాయలు కేటాయించాలని అన్నారు. శారదానదిపై రైవాడ వద్ద ఆనకట్ట నిర్మించాలని, రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మించి విశాఖజిల్లాను నీటిపారుదల సౌకర్యం కలుగజేయాలని ఆమె కోరారు.

శ్రీ ఎ. శ్రీరాములు (సి. పి.) మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల కొరత, అక్రమ నిల్వలు, అధిక లాభాన్ని, రాజకీయలవకాశవాదము ఈ నాటి ఆర్థిక దుస్థితికి కారణమన్నారు. ఆరు సూత్రాల పథకం పెద్ద బూటకమని ఆయన ఆరోపించారు. 1969లో తెలంగాణా ఆందోళన లో మృతి చెందిన వారిని గూర్చి అప్పుడు గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించి సానుభూతి తెలిపారని, ఆంధ్ర ఉద్యమములో మృతి చెందిన వారిని గూర్చి ప్రస్తావించలేదని శ్రీరాములు విచారం వెలిబుచ్చారు. ఆంధ్ర ఉద్యమంలో మృతి చెందిన వారి కుటుంబాలకు పది వేల రూపాయల వింతుకు పరిహారం ఇవ్వాలని ఆయన సూచించారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రంకో సమంగా కరవుభత్యం పెంచడం వల్ల ప్రభుత్వానికి 14 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. కరంకుహీనమైన పరిపాలన జరపడానికి ప్రభుత్వం నడుంబిగించాలని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇం) మాట్లాడుతూ ప్రజలు, శాసనసభ నమ్మతి లేకుండా అధికార వర్గం పదవుల కోసం ఆరు సూత్రాల పథకాన్ని తెచ్చారని, దానిని ప్రజలు నచ్చివొప్పుకోలేదని తేల్చారని అన్నారు. నిన్నటి ఆందోళనవల్ల రాష్ట్రంలో ఇప్పటికి రెండు మంత్రివర్గాలు పతనమయ్యాయని, అయినప్పటికీ పాలకులు పాఠం నేర్చుకోలేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

సూరత్‌లో మళ్లీ కాల్పులు : గుజరాత్ పట్టణాల్లో కర్ఫ్యూ

సూరత్, జనవరి 22 : ఈనెట్టణంలోని మందెర్‌పూరా ప్రాంతంలో నేటి ఉదయం జరగకూడదు పాల్పడిన అల్లరిమూకలపై పోలీసులు తుపాకి కాల్పులు జరిపారు.

కొందరు గాయపడిన వ్యక్తులు సహా 23 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిన్నటి నుంచి ఈ పట్టణంలో పోలీసులు తుపాకి కాల్పులు జరపడం ఇది మూడవసారి. నిన్న రాత్రి పోలీసులు రెండు సార్లు కాల్పులు జరిపారు.

ఇది ఇలా వుండగా నేటి మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు కర్ఫ్యూ సడలిస్తూ నంతకుముందు జారీ చేసిన ఉత్తర్వులను అధికారులు ఉపసంహరించుకున్నారు.

సంగ్‌నుడియావాడి వద్ద జనం పోలీసు బృందాన్ని చుట్టుముట్టి దురుసుతనంగా పోలీసులు నేడు రెండవసారిగా మళ్ళీతుపాకి కాల్పులు జరిపారు.

లాఠీఛార్జి, భాష్పవాయువు ప్రయోగం విఫలం అయిన మీదట జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ శాన్‌లాల్‌ఘోష్ తూపాకి కాల్పులకు ఆదేశించినట్లు అధికారత్యా తెలియచ్చింది.

పోలీసులు ఈ సందర్భంలో ఆరుగురు వ్యక్తులను నిర్బంధించారు.

కర్ఫ్యూ అమలులోవున్న సూరత్ పట్టణంలోని మరొకప్రాంతంలో దురాణాలపై నిన్నంతా రాళ్ళదాడులు తరువాత జరిపిన జనసమూహంపై పోలీసులు తుపాకి కాల్పులు జరపగా ఒక వ్యక్తి గాయపడినట్లు అహ్మదాబాద్‌కు అందిన వార్తలను బట్టి తెలుస్తోంది.

సూరత్‌పట్టణంలోని మరొకప్రాంతంలో జనం ఒకహోటల్‌పై దాడి జరిపారు.

అహ్మదాబాద్ పట్టణంలోని అసర్వాప్రాంతంలో రాత్రి తరువాత జనం ఒక కిరాణా దుకాణాన్ని దోచు కున్నారు. పోలీసులు సమయానికి వచ్చి ఆ దుకాణాన్ని విద్యార్థులు తగులబెట్టకుండా కాపాడారు. విద్యార్థులు అప్పటికే ఆ దుకాణంపై కిరోసిన్ చల్లారని పోలీసులు తెల్పారు..

గతరాత్రి చెదురుమదురుగా సంభవించిన సంఘటనలను పురస్కరించుకుని అహ్మదాబాదు పోలీసు కమిషనర్ శివారు ప్రాంతాలు సహా పట్టణ మంతటా రాత్రి కర్ఫ్యూ విధించారు.

కైరా జిల్లా ఆనంద్ పట్టణంలో నిన్న రాత్రి నాలుగు దుకాణాలను జనం దోచుకొనడం, తగులబెట్టడం జరిగిన దరిమిలా ఆ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో కర్ఫ్యూ విధించారు.

దీనితో అహ్మదాబాద్, రాజకోట, బరోడా, సూరత్ నగరాలుగా గుజరాత్ రాష్ట్రంలోని 14 పట్టణాలలో పూర్తిగా గాని, పాక్షికంగా గాని కర్ఫ్యూ అమలులోనికి వచ్చినట్లు అయింది.

కర్ఫ్యూ విధించబడిన మిగతా పట్టణాలు : జుంకండోరన, భవనవాడర్, వెరావ్, టాప్లేటా (రాజకోట జిల్లా) పెాదాస్ (సబర్మతి జిల్లా) ఆనంద్ (కైరా జిల్లా), వడవలి (బరోడా జిల్లా), మూడు జిల్లాల ముఖ్య పట్టణాలు— కాపడగర్, జామ్‌నగర్, జునాగఢ్.

ఈ ఏడాది చినకాకానివద్ద టైర్లు, ట్యూబుల ఫ్యాక్టరీ

గుంటూరు, జనవరి 22 : విజయవాడకు సుమారు 25 కిలో మీటర్లు దూరంలో చినకాకాని సమీపాన ఈ సంవత్సరం రు.18 కోట్లు పెట్టుబడితో టైర్లు, ట్యూబుల ఫ్యాక్టరీని ప్రారంభిస్తారు.

గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీచంద్రయ్య దేవు ఇక్కడ బిజినెస్ మేనేజిమెంటు శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఈ విషయం వెల్లడించారు. దారిద్ర్యాన్ని నిర్మూలించేందుకు భారీ ఎత్తున ఆర్థిక కార్యక్రమాలు అమలు జరగాలని ఆయనఅన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధనకై చొరవ, సమర్థత కలవారు ముందుకు వచ్చి, ప్రైవేట్‌రంగంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని శ్రీచంద్రయ్య సూచించారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల దశమ మహాసభలు

జనవరి 25, 26 గుంటూరు ఏకా దండయ్య హాలులో

అధ్యక్షులు : సర్దార్ గౌతు లచ్చన్న

ప్రారంభకులు : శ్రీ ఎం. ఏ. మాణిక్యవేలు

(మద్రాసు రాష్ట్ర మాజీ రెవిన్యూ మంత్రి)

26 వ తేదీ సా. 6 గంటలకు గాంధి పార్కులో బహిరంగసభ

ఆహ్వాన సంఘము.

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. పుష్య బ. అమావాస్య:
1974వ సం. జనవరి 23 బుధవారం
బుధ: అమావాస్య ప. 4.32, ఉత్తరాషాఢ: సా. 5.25, వర్జ్యం: రా. 9.54 మొదలు 11.41 వరకు.

1974వ సం. జనవరి 24 గురువారం
గురు: మాఘశు. పాడ్యమి సా. 6.57, శ్రవణ: రా. 8.15, వర్జ్యం: రా. 12.41 మొదలు 2.27 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవశ యుత్పియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. పుష్య బ. అమావాస్య: బుధవారం

భారత్–సోవియట్ ఒప్పందం

—o:o—

సోవియట్ యూనియన్ ఈ ఏడు భారతదేశానికి పది లక్షల మెట్రిక్ టన్నుల కిరసనాయిలు, మూడు లక్షల టన్నుల ఎరువులు సరఫరా చెయ్యటానికి అంగీకరించింది. ఈ అంశాలకి సంబంధించిన ఒప్పందం మీద సంతకాలు చెయ్యటంకూడా అయింది. భారతదేశం, సోవియట్ యూనియన్‌ల మధ్య పెరుగుతున్న మైత్రికి యిదొక నిదర్శనం. గత సంవత్సరం ఈ రెండుదేశాలమధ్య జరిగిన వ్యాపారం రు. 488 కోట్లు వుంటే ఈ ఏడు అది రు. 600 కోట్లు దాకా ఉండవచ్చు. ప్రస్తుతం భారత దేశం సోవియట్ యూనియన్‌కిచేసే ఎగుమతులు అక్కడనుంచి చేసుకునే దిగుమతులకన్నా ఎక్కువగా ఉన్నాయి. అసలు భారతదేశం సరుకు రష్యా కొన్నంతగా ఇంకొక దేశం ఏదీ కొనటం లేదు. 1980 నాటికి ఉభయ దేశాలమధ్య వాణిజ్యము రెట్టింపు అవగలదని ఎందరో ఎదురుచూస్తున్నారు. ఈ ధోరణిని రాజకీయ దృష్టితో ఎదిరించేవారు కొందరు ఉండవచ్చు కాని మొత్తంమీద గమనించతగినవి వ్యాపారానికి సంబంధించిన అవసరాలే. భారతదేశం తన అవసరాల కోసం రష్యామీద పూర్తిగా ఆధారపడే ధోరణిని చూపించటం పంచిది కాదు. ప్రపంచం అంతటా ఉంటున్న పెట్రోలు కొరతని గ్రహించి రష్యా ముడినూనె ఇవ్వాలని వత్తిడి తీసుకురావడం సబబు కాదు. న్యూస్ ప్రింట్ విషయంలో కొంత సంయమనం అవసరం అని పిస్తుంది. రష్యాకి భారతదేశం ఇచ్చే ధరలు అంతర్జాతీయంగా చలామణిలో వుంటున్న ధరలని పోలి ఉండాలి. 1973–74 సంవత్సరంలో భారతదేశంలో ఎరువుల గిరాకీ 50 లక్షల మెట్రిక్ టన్నుల పయిగా ఉండవచ్చునని ఇటీవల కేంద్ర ఆహారశాఖ మంత్రి ఇచ్చిన వివరాలు తెలుపుతాయి. దేశంలో తయారయ్యే మొత్తం ఇందులో మూడవవంతు కూడా ఉండదని పిస్తుంది. దేశంలో లభ్యం అయ్యే ఎరువుల మొత్తం 30 లక్షల మెట్రిక్ టన్నులని మించకపోవచ్చునని శ్రీ అహమ్మద్ సూచించారు. రష్యా భారతదేశానికి మూడు లక్షల ఇరవయి అయిదువేల టన్నుల ఎరువులు సరఫరాచేస్తే మొత్తంలో పది శాతం పయిన ఆ దేశం నుంచే రావాలి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు రష్యాకి ఇవ్వనున్న సాంకేతిక సహాయంవలన అక్కడ కొన్ని దినుసుల, రసాయనిక ఎరువుల ఉత్పత్తి పెరుగుతుంది కనక అనుకున్నంత మొత్తం సరఫరా కావటానికి అవకాశం వుంది.

హిందూమహాసముద్రంలో బ్రిటిష్ దీవిలో నౌకా స్థావరం

— అమెరికా యత్నం

లండన్, జనవరి 22: హిందూమహాసముద్రంలో సోవియట్ నౌకల ఉనికి పెరుగుతున్న దృష్ట్యా, కీలక ప్రాముఖ్యత కలిగిన హిందూమహాసముద్రంలోని బ్రిటిష్ దీవి డియగోగార్సియాలో గల నౌకా, విమాన స్థావరాల సౌకర్యాలను వినియోగించుకొనే విషయమై బ్రిటన్‌తో అమెరికా చర్చిస్తున్నదని బ్రిటిష్ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

ఈ దీవిలో నౌకా స్థావరం నిర్మించి ప్రస్తుతం వున్నదాన్ని విమాన స్థావరం విస్తరణను అమెరికా కోరిందని, కాని అరబ్‌లకు దీనివల్ల కోపం వస్తుందన్న భయంతో బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రతిపాదన తిరస్కరించిందని వాషింగ్టన్ పత్రికల వార్తలు తెలుపుతున్నాయి.

ప్రస్తుత ఆంగ్లో–అమెరికన్ చర్చల వివరాలను వెల్లడించడానికి బ్రిటిష్ ప్రతినిధి నిరాకరించారు కాని, అతిక్రిష్టమైన అమెరికన్ నిజ్జిస్తిని బ్రిటన్ త్రోసిపుచ్చిందన్న వార్తను ఖండించారు. దీనివల్ల అరబ్‌లలో వ్యతిరేక భావం పొడచూపవచ్చునన్న అంశాన్ని గురించి పరిశీలించడం జరిగిందన్న విషయాన్ని కూడా ఆయన ఖండించారు.

ఈ దీవిలో సంయుక్త నౌకా, విమాన స్థావర సౌకర్యాల నిర్మాణానికి 1970 డిసెంబర్ 15 న ఆంగ్లో–అమెరికన్ ఒప్పందం కుదిరింది. డియగోగార్సియా దీవి స్థానం ఆగ్నేయంగా వున్నది. దీని పొడవు 20 కిలో మీటర్లు, వెడల్పు 6 కిలో మీటర్లు. దీని జనాభా 500. ఇక్కడ మంచి పోర్టులు వుంది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో నౌకాదళాలకు నౌకలకు స్థావరంగా ఉపకరించింది.

చిత్రవిచిత్రం

వెనుదటి కలయిక !

విజయలక్ష్మి మూవీస్ నిర్మిస్తున్న చిత్రంలో చలం కథానాయకుడుగా నటిస్తున్నారు. ఆయనకు ప్రేమలేఖగా భారతి నటిస్తుంది. చలం, భారతి కలసి నటిస్తున్న మొదటి చిత్రం యిదే అవుతుంది. ఈ చిత్రానికి కథరుడు, దర్శకుడు బి.వి. ఆచార్యులు వ్రాశారని విన్నాడ్. ఈ చిత్రానికి జి. ఎ. ఎస్. రాజు నిర్మాత. సినిమాలు నిర్మించకపోతే అన్న నిర్మాతగారు తీసుకొన్న రాజకు మన్నీ నిర్మాణం చేసే సత్కార్యం జరిపించడం అత్యవసరం కాదా? అదే చిత్ర విచిత్రం.

కేరళ ప్రభుత్వానికి కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ జుల్మానా

న్యూఢిల్లీ, జనవరి 22: ఢిల్లీలోని కేరళ భవనాన్ని – ఇది కేరళ హౌస్‌గా పిలువబడుతుంది– దురుపయోగ పరిచినందుకు అక్రమంగా ఉపయోగించినందుకు, కేంద్ర సర్కార్లు, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖవారు కేరళ ప్రభుత్వానికి రు. 14 లక్షల జుల్మానా విధించారు.

ఢిల్లీలోని "కేరళ హౌస్" ను, వసతి ప్రయోజనాల నిమిత్తమే అనగా, పుండేందుకు మాత్రమే ఉపయోగించ వలసి వుంటుందనీ, కాని కేరళ రాష్ట్ర ప్రభుత్వం భవనంలోను, దాని అనుబంధ భవనంలోనూ అనేక ఆఫీసులనినెలకొల్పిందనీ కేంద్ర మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన ఒక నోటీసులో పేర్కొనినదట. "కేరళ హౌస్" యొక్క అనుబంధపు భవనంలో కేరళ లాటరీ, కేరళ పారిశ్రామిక అభివృద్ధి కార్యాలయాలు, ఢిల్లీలో వుండే కేరళ ప్రభుత్వ ప్రతినిధి కార్యాలయం, నెలకొల్పబడగా, అసలు "కేరళ హౌస్" ప్రధాన భవనంలో చెకర్స్, టైపింగ్ రూము, అక్కడ వుండే (స్థానిక) పరిపాలనా నిర్వహణ సిబ్బంది కార్యాలయం నెలకొల్పబడి వున్నవి. ఈ పై కార్యాలయాలు నెలకొల్పటం భవనాన్ని అక్రమంగా ఉపయోగించటంగా కేంద్ర సర్కార్లు, గృహ నిర్మాణ మంత్రిత్వం పరిగణిస్తున్నది.

అయితే యిట్టి నోటీసు చేరటం తమకి విస్మయం, విభ్రాంతి కలిగించినట్లు కేరళ ముఖ్యమంత్రి శ్రీ సీ. అచ్యుతమీనన్ పేర్కొన్నారు. శేషం నివాస అవసరాలకి మాత్రమే ఆ కేరళ హౌస్‌ని వినియోగించాలనే వాదాన్ని ఆయన సవాలు చేశారు. కేంద్రం స్వాధీనం చేసుకొన్న తిరువాంకూరుహౌస్‌ని, వేర్వేరు నేరలలో వేర్వేరు ప్రయోజనాలకి వినియోగించారని శ్రీ మీనన్ అన్నారు. మొదట్లో యు. ఎన్. ఎన్. ఆర్. (రష్యా) సమాచార శాఖని అందులో నెలకొల్పారు. అతర్వాత కొంతకాలం ఢిల్లీ హైకోర్టుని అందులో నే నెలకొల్పారు. ఇప్పుడు గుత్తస్వామ్యం, అక్రమ వ్యాపార పద్ధతుల నిరోధక కమీషన్ ఆఫీసుగా దాన్ని వుపయోగిస్తున్నారు అని కేరళ ముఖ్యమంత్రి వివరించారు. తిరువాన్కూరుహౌస్‌ని వివిధ విధాలుగా అనేక ఆఫీసులకోసం విని యోగించుటకు కేంద్ర మంత్రిత్వశాఖ అనుమతించినప్పుడు దాన్ని అక్రమంగా పరిగణించకుండా వున్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వ స్వంత ఆఫీసులని పెట్టుకోటానికి "కేరళహౌస్"ని వుపయోగించడం అక్రమ ఉపయోగం అని పై కేంద్ర మంత్రిత్వం ఎట్లా పరిగణిస్తుందో తమకి అర్థం కావటం లేదు అని శ్రీ మీనన్ అన్నారు.

మారణాయుధాల అక్రమ తయారీదార్లపై తీవ్ర చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22: ప్రభుత్వ అనుమతి లేకుండా తుపాకులు, బాంబులు వంటి మారణాయుధాలు తయారుచేసేవారు ఎక్కడెక్కడ ఉన్నారో దర్యాప్తుచేసి, కఠిన చర్యలు తీసుకోవలసిందని జిల్లా పోలీసు సూపరింటెండెంట్లను అందరినీ ఆదేశించడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన సభలో తెలియజేశారు.

శ్రీ అనంతవెంకటరెడ్డి (రాయదుర్గం)లో శాంతి భద్రతలు, వర్గకక్షలతో సానాటికీ కొరవడుతున్నవని ఆందోళన వెలిబుచ్చుతూ ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా ముఖ్యమంత్రి పై విషయం చెప్పారు.

రాయదుర్గంలో అనాదిగా ముఠాతగాదాలు ఎక్కువ జరుగుతూ ఉంటాయని ఈ వివాదాలలో రైసెన్సులేని మారణాయుధాలు, ముఖ్యంగా సెండుగుండు సామగ్రి నాటుబాంబులు విరివిగా వాడుచున్నారని ఈ విషయం ప్రభుత్వం గమనిస్తూనే ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కేసులు కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. అనధికారికంగా ఈ మారణ యుధాలు తయారు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నామని ముఖ్య మంత్రి అన్నారు. వర్గతగాదాల వల్ల గత ఏడాది కడపలో 94 హత్యలు, కర్నూలు జిల్లాలో 19 హత్యలు, అనంతపురం జిల్లాలో 11 హత్యలు జరిగినవని ఆయన చెప్పారు. రైసెన్సు లేకుండా మారణ యుధాలు తయారు చెయ్యడం ఆపితే కొంతవరకు ఈ వివాదాలు ఆపవచ్చునని ఆయన చెప్పారు.

సౌకర్యాలు సరిగాలేని ఆసుపత్రులు గురించి సమాచార సేకరణ

హైదరాబాదు, జనవరి 22: రాష్ట్రంలో అసౌకర్య స్థితిలో ఉన్న ఆసుపత్రులను గూర్చి తాము సమాచారము సేకరిస్తున్నామని పూర్తిగా వ్యవహారం పరిశీలించి, ఆసుపత్రుల పరిస్థితులు మెరుగు చెయ్యడానికి త్వరలో తగు చర్యలు తీసుకుంటామని వైద్యశాఖ మంత్రి శ్రీ కోటాటి రాజమల్లు నేడు శాసన సభలో హామీ ఇచ్చారు.

నిజామాబాద్ పట్టణ సివిల్ ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన పోలీసేషన్ వార్డుకు అవసరమైన సిబ్బంది, పరికరాలు లేని మాట వాస్తవమేనని, విషయం పరిశీలనలో ఉన్నదని శ్రీ రాజమల్లు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. నారాయణ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఎక్కడో ఒక ఆసుపత్రి భవనం సరిగ్గా లేదని, సౌకర్యాలు లేవని ఒక మంత్రి అన్నారని ఇటువంటి ఆసుపత్రులు ఎన్ని ఉన్నాయనీ సభ్యులు అడుగగా, ఆ సమాచారము సేకరిస్తున్నామని మంత్రి అన్నారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

న్యూఢిల్లీ, జనవరి 22: కేంద్రప్రణాళిక శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 24వ తేదీ ఉదయాన ఇక్కడ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వెడుతున్నారు. మరునాడుతిరిగి ఇక్కడకు వస్తారు. కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకరణ తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డి హైదరాబాదు సందర్శించడం ఇదే ప్రథమం.

రాష్ట్ర పరిక్రమల మంత్రి శ్రీ పి. జనార్దనరెడ్డి నిన్నను హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ గవర్నరు మాజీ – ఆడ్వయిజరు శ్రీ హెచ్. సి. సరీన్‌ను కలుసుకున్నారు. నేడు కేంద్రమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నారు.

ఏడు కేసులు పోలీసులు ఇటీవలి కాలంలో కట్టుబట్టుకున్నారని రెండు కేసులలో పోలీసు దర్యాప్తు పూర్తిగా మిగిలిన ఐదింటి విషయంలో విచారణ జరుగుతున్నదని ఈ కార్యకలాపాలకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నామని ముఖ్య మంత్రి అన్నారు. వర్గతగాదాల వల్ల గత ఏడాది కడపలో 94 హత్యలు, కర్నూలు జిల్లాలో 19 హత్యలు, అనంతపురం జిల్లాలో 11 హత్యలు జరిగినవని ఆయన చెప్పారు. రైసెన్సు లేకుండా మారణ యుధాలు తయారు చెయ్యడం ఆపితే కొంతవరకు ఈ వివాదాలు ఆపవచ్చునని ఆయన చెప్పారు.

డెల్టా జిల్లాలలో మెట్ట తాలూకాల అభివృద్ధికి నిధులు: శాసనసభలో అక్కినేని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22: డెల్టా జిల్లాలోని మెట్ట తాలూకాలను కూడా వెనుకబడిన ప్రాంతాలుగా వెంటనే ప్రభుత్వం ప్రకటించి, వారు నీళ్ళాటు చేసేటి అభివృద్ధి మండలులకు ఉదారంగా నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పక్ష సభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు బడ్జెట్ శాసన సభలో గవర్నర్ ప్రసంగంపై అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ తెలిపారు జేశారు.

సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

శ్రీ భాస్కరరావు ఇలా చెప్పారు: "రాష్ట్రంలో వచ్చిన అశాంతికి రాజకీయ విధానాల ద్వారా పరిష్కారం చూడాలి. ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేయడంలో మహోదార హృదయంతో మహోన్నతంగా వ్యవహరిస్తే అశాంతి రావడానికి ఏర్పడిన ఆసహజ కారణాలు తొలిగిపోగలవు. మానసిక ఆర్థిక, సామాజిక అసమానత, అసమాన లనుఅతొలగించే పెద్ద ప్రయత్నం చేయాలి. జంట నగరాలకోసం తెలుగు దేశంలో ముడిసరుకులుగా తయారవుతున్న పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. కృష్ణా గోదావరి ఆయకట్టు దారులకు న్యాయమూర్తుల తీర్పువల్ల నీటిసరఫరాలో ఏర్పడిన అస్తవ్యస్తత పోవాలంటే పులిచింతల జలాశయం ఏర్పాటుకు చర్య తీసుకోవాలి. శ్రీశైలం ప్రాజెక్టును కూడా త్వరగా పూర్తి చేయయత్నించాలి. జంటనగరాల్లోనే గాక రాయలసీమ, కోస్తా జిల్లాల్లో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (ఇండి) సోమశిల ప్రాజెక్టు పంచవర్ష ప్రణాళికలో నిర్మాణం చేరండ సంతోషకరమని, నెల్లూరు జిల్లా ఆరుమెట్ట తాలూకాలకు అది తోడ్పడేట్టు చూడాలన్నారు.

శ్రీ నిళ్ళంకరరావు వెంకటరత్నం (ఇండి) ఆరు సూత్రాల పథకం సర్వత్ర ఆమోదం పొందినదన్న గవర్నర్ ప్రకటన తప్పులతడకే సత్యదూరమనిఅన్నారు. మూడు వందల మంది ప్రాణాలు బలి ఇచ్చారు, పదవులు, పైరవీలు శ్రీ చినవారే ఆ సూత్రాలను ఆమోదించారని చెబుతున్నారని, 1956 ఒప్పందాన్ని పంచసూత్ర పథకాన్ని ఆమోదించి జరుగుతున్న అన్యాయాలను చూస్తూవుండిన వారే ఆరు సూత్రాల పథకాన్ని ఆమోదిస్తున్నారని అంటున్నారని తెలిపారు.

అవినీతి అనేది జాతి రుగ్మత అయినదనీ, అవినీతి నిర్మూలన చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటన ఏ విధంగా అమలు చేస్తారో చూస్తామని శ్రీ వెంకటరత్నం అన్నారు. ధరల మూడు నాలుగు రెట్లు పెరగడానికి వల్ల ధనాన్ని ప్రోత్సహించడానికి అధికార పక్షమే కారణం కనుక లదీ విధంగా దాన్నినిర్మూలించగలదని ఆయన ప్రశ్నించారు. వెనుకబడిన జాతులను ఉద్ధరిస్తామనేది కూడా శుష్క ప్రకటనలనీ, గుంటూరులో ఇళ్ల స్థలాలు తీసుకొంటామని ఛెప్పి, ఎనభై లక్షల రూపాయలు జీతతీ మా నిధి సంస్థకు వడ్డీ కడి తరలించారని తెలిపారు.

శ్రీ జి. వీరాంజనేయశర్మ కాం. 1974 మార్చిలోపల ఇళ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు చూపిస్తామన్న ప్రకటన ఆచరణ యోగ్యంగా లేదని, ప్రపంచ బ్యాంకు వారి సహాయంతో ప్రభుత్వం అంచనా వేసిన 14 లక్షల మందికి ఇళ్ల స్థలాలు కల్పించవచ్చునన్నారు. భూసంస్కరణలవల్ల పట్టే మిగులు భూమిని గూర్చి వేసిన అంచనాలు– ఈ అంచనాలకు పొంతనం లేదన్నారు. ఆహార సంస్థ బరావతం అరికుందని గనుక రాష్ట్ర ప్రభుత్వమే ఒక్క వ్యాపారసంస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. సత్తెనపల్లి, పిరంగిపురంలకు మంచినీటి సరఫరా పథకాలు, సత్తెనపల్లికి బస్సు డిపో ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్ కమిటీలు రైతులకు సరిగా ఉపయోగపడడం లేదని విమర్శించారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి (పి. ఎస్) కేంద్ర ప్రభుత్వానికి చాలా అధికారాలు అప్పగించి ప్రతిదానికి ఢిల్లీని దేబిరించడం పోవాలి రాష్ట్రాలకు హెచ్చు అధికారాల కోసం ఆంధ్ర ముఖ్యమంత్రి దక్షిణాది ముఖ్యమంత్రులను కూడగట్టుకు రావాలన్నారు. ఎన్ని బియ్యం కావాలన్నా ఇస్తామన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఎరువులు ఇవ్వడం లేదని ముఖ్యమంత్రికి ఈ విషయంలో తాము అన్నివిధాల సహకారం ఇస్తామని సత్యాగ్రహం చెయ్యమన్నాచేస్తామని అన్నారు. సోమశిలవద్ద అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. రాజధానిలో వున్న 15 వేల మంది కష్టజీవులకు తగు ఆశ్రయం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలకు ఇంకా బస్సులు నడిపించాలన్నారు.

సభాపతి సభను రేపు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు వాయిదా వేశారు.

ధాన్యాల ధరలు

(1 వ పేజీ తరువాయి)

టికి పైలక వర్గం ఎట్టి గుణపాటము నేర్చుకోలేదని ఆయన విమర్శించారు. ప్రజలను హింస కాండకు గురి చేశారన్నారు.

శ్రీ కుడి పూడి ప్రభాకరరావు (కాం) ప్రసంగిస్తూ, ఎన్. జి. ఓ. ల నాయకుడు శ్రీ జి. బి. రామకృష్ణారావును తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బంధుప్రీతి, అవినీతి సమూలంగా నిర్మూలించాలని అన్నారు.

శ్రీ ఎం. వోంకార్ (స్వ. పి. ఎం.) మాట్లాడుతూ, 20 ఏండ్లలో ధరలు 300 శాతం పెరిగాయనీ ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారీ, దోపిడీ విధానాలు కారణమని ఆరోపించారు. రాష్ట్ర సమగ్ర పరిరక్షణ తమ పార్టీ ధ్యేయమని, అయితే ఆరు సూత్రాల పథకం రాష్ట్రాన్ని 21 ముక్కలు చేస్తోందని ఉద్యోగాలలో ఆంధ్ర తెలంగాణాలకు 2:1 దామాషా అనుసరించడం ఈ సమస్యకు ఏకైక పరిష్కారమని తమ పార్టీ భావిస్తోందని అన్నారు. భూసంస్కరణల పట్టం బాటకనుని బంజర్లు, ధనిక రైతుల ఆదీనంలోనే ఉన్నాయని ఆయన చెప్పారు. పారిశ్రామిక అశాంతికి ప్రభుత్వనిదే బాధ్యత అని ఆయన అన్నారు.

శ్రీ జె. దామోదరరావు (ఇం) గ్రామీణ వ్యవసాయ రంగాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అన్యాయతా నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.

శ్రీ బి. బసవ (ఇం) సమన్వయ దృక్పథంతో ముఖ్యమంత్రి ఆరుసూత్రాల పథకాన్ని అమలు చేయగలరన్నారు. ఆశ భావం వెలిబుచ్చారు. అనంతపురం జిల్లా కొన్ని ప్రాంతాలను ఇంకా పారిశ్రామికంగా వెనుకబడినట్లు గుర్తించలేదని చెప్పారు. చేనేత పారిశ్రామికుల దుస్థితి నివారించాలని కోరారు.

శ్రీమతి జె. శ్యామలాబాయ్ (రి) ఆరు సూత్రాల పథకాన్ని ప్రజలు ఆమోదించలేదని, కొందరు సభ్యులకే పథకం అర్థం కావడం లేదు. సామాన్య ప్రజలకు ఎట్టా అర్థం అవుతుందని ప్రశ్నించారు. అష్ట సూత్ర పంచసూత్ర పథకాలకు పట్టిన గతే ఈ పథకానికి కూడా పట్టగలదన్నారు. నిమ్న కులాల పరిస్థితి మెరుగు చేయడం లేదని ఒక్కహరిజనుడినైనా జిల్లా కలెక్టర్ ఆధ్యక్షుడుగా గాని, ప్రాంతీయ అభివృద్ధిమండలి అధ్యక్షుడుగాగాని ఎంపిక చేయలేదని ఆమె విమర్శించారు.

శ్రీ ఎం. సుబ్బారెడ్డి (కాం) కడప కర్నూలు కాల్వలకు నీటిసరఫరా పరిస్థితి మెరుగు పరచేందుకు నందికొట్కూరు తాలూకాలో అవసరాన్నిబట్టి ఉపయోగపడేదిగా (బాల్చెనింగ్) రిజర్వాయరు నిర్మించాలని కోరారు.

